## రాష్ట్ర స్థాయి ప్రధమ బహుమతి అందుకున్న ధార్మికకు అభినందనల వెల్లువ



**పెదనందిపాడు జనవరి 17 (ప్రభాతవార్త)** ఇటీవల నరసరావుపేటలో ఐడీపీఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి అండర్ 15 బాలికల చదరంగ పోటీలలో పెదనందిపాడు లైన్స్ మాంటిసోరి పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థి నూతి ధార్మిక. రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి 5000 రూపాయలు నగదు ట్రోఫీని స్థానిక శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా పెదనందిపాడు లైన్స్ మాంటిసోరి పాఠశాల పాలకవర్గం. దాసరి శేషగిరిరావు. ముద్దన నగరాజకుమారి రాఘవయ్య. అరవపల్లి కృష్ణ. ప్రిన్సిపాల్ కిరణ్ జోష్. సిబ్బంది బాజీ మున్ని. సిహెచ్ నరేష్ తదితరులు విజేత ధార్మికకు శుభాశీస్సులు అందజేశారు.

# గుంటూరు వార్త

## నూతన కమిషనర్ మయూర్ అశోక్‌ను కలిసి అభినందించిన నగర మేయర్



**గుంటూరు కార్పొరేషన్, జనవరి 17, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా ఐఏఎస్ అధికారి కే మయూర్ అశోక్ బాధ్యతల స్వీకరించిన సందర్భంగా నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పూల మొక్క అందించి అభినందించారు. కమిషనర్ చాంబర్ కు వెళ్లి నూతన కమిషనర్ కు పూల మొక్క అందించి ప్రత్యేకంగా అభినందించారు. గుంటూరు నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# గుంటూరు నగర సమగ్ర అభివృద్దే లక్ష్యం

### గుంటూరు కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కథావటే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 17, ( ప్రభాతవార్త) :** రాష్ట్ర రాజధాని అమరావతిలోని సిఆర్ డిఏ పరిధిలో గుంటూరు కార్పొరేషన్ ఉన్న నేపథ్యంలో గుంటూరు నగర సమగ్ర అభివృద్దే ప్రథమ లక్ష్యంగా పాలన కొనసాగుతుందని నగర కమిషనర్ ఐఏఎస్ అధికారి కథావటే మయూర్ అశోక్ అన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా శనివారం ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు నగరంలో కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలలో ప్రధానంగా సంపూర్ణ పాదశుద్యం, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, మంచి రహదారులు, స్ట్రీట్ లైటింగ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కోవడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తదనుగుణంగానే పారదర్శక పాలన అందించనున్నట్టు వెల్లడించారు. నగరంలో ప్రారంభించిన ప్రాజెక్టుల పూర్తికి దృష్టి సారించడంతోపాటు గతంలో కార్పొరేషన్ కు వచ్చిన అవార్డులను పరిగణలోకి తీసుకొని మెరుగైన పాలన అందించి గుంటూరు కార్పొరేషన్



కి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సమన్వయంతో గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి ముందుకు పోతామని వెల్లడించారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో నేరుగా అక్కడికే వెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇకపోతే ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే పి జి ఆర్ ఎస్, డయల్ యువర్ కమిషనర్ వంటి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, ఆ ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజల ఇబ్బందులను పరిష్కరించడం జరుగుతుం

-ప్రజా సమస్యల పరిష్కారంకు ప్రత్యేక ప్రాధాన్యత,పారదర్శక పాల..

-సంపూర్ణ పాదశుద్ధ్యం, స్వచ్ఛమైన తాగునీరు,రహదారులు,స్ట్రీట్ లైటింగ్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకై ప్రణాళిక.

-అధికారులు,ప్రజా ప్రతినిధులు, ప్రజల సమన్వయంతో గుంటూరు అభివృద్ధికి కృషి..

దన్నారు. పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన పని విధానం అమలు చేస్తామన్నారు. నగర కార్పొరేషన్ పరిధిలో 10 లక్షల జనాభా ఉన్న నేపథ్యంలో, పంచాయతీల విలీనం, విలీన గ్రామాల అభివృద్ధి వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి గుంటూరు కార్పొరేషన్ కు జాతీయ స్థాయిలో గుర్తింపుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, కార్పొరేషన్ అధికారులు విలేకరుల సమావేశంలో ఉన్నారు.

# జీజీహెచ్‌ను తనిఖీ చేసిన కలెక్టరు

**గుంటూరు వెస్ట్, జనవరి 17, ప్రభాతవార్త:** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న మాతృ, శిశు ఆరోగ్య కేంద్రం, ఇతర వార్డులలో పర్యటించారు. మాతృ, శిశు ఆరోగ్య కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అప్రోచ్ రహదారి పనులు, ఇంకా మిగిలి ఉన్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రికి విచ్చేసేవారికి మంచి వైద్య సేవలు అందాలని స్పష్టం చేశారు. జీజీహెచ్ కు మంచి ఖ్యాతి ఉందని, దానిని నిలబెట్టాలని అన్నారు. మంచి వైద్యం అందించి ప్రజల హృదయాల్లో నిలవాలని పిలుపునిచ్చారు. ప్రసూతి వార్డులలో వేడి నీటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. వైద్యులతో పాటు ఆసుపత్రిలో పనిచేసే ప్రతి విభాగం సిబ్బంది అంకితభావంతో సేవలు అందించాలని సూచించారు. ఎదుటివారి కష్టం మన కష్టంగా భావించినప్పుడు సేవా దృక్పథం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి రమణ, పరిపాలన అధికారి సుధారాణి, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



## సరస్ మేళాలో జరిగే సాంస్కృతిక ప్రదర్శనను తిలకించిన జిల్లా కలెక్టర్,కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్, జనవరి17, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలోని నల్లపాడు రోడ్ లో ఉన్న రెడ్డి కళాశాల ఎదురు నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళల జాతీయ సదస్సు ( సరస్సు మేళ) లో శనివారం జరిగిన సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా, గుంటూరు నగర నూతన కమిషనర్ కె. మయూర్ అశోక్ లు తిలకించారు. ఈ సందర్భంగా సరస్ మేళాలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల చేతివృత్తులతో తయారుచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరారు.



## పెదవడ్లపూడిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మంగళగిరి, జనవరి 17, ప్రభాతవార్త:** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టిడిపి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆర్థిక సహాయం అందించిన మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.చెక్కులను అందజేసిన



నాయకులు లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్ళి అందజేశారు..గ్రామానికి చెందిన సూదన గుంట నరసింహారావుకు రూ.75,866, యెూళ్ల సామ్రాజ్యంకు రూ.55,783, ఈదర రామ్మోహన రావుకు రూ.35,641, మన్నం శిరోమణికి రూ.25,000, చింతల శ్రీదేవికి రూ.25,541, షేక్ గౌసియాకు రూ.20,000 వేల రూపాయల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు..ఈ సందర్భంగా మొత్తం రూ.2,37,831 విలువైన చెక్కులు వారిలో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కనపాల సాగర్ , మొద్దుకూరి రమేష్, యోమినేని సుధాకర్, కిషోర్, కఠారి సాంబయ్య, కాకర్లమూడి సారంగపాణి, యం డి కరిముల్లా, జాలాది సందీప్, బుల్లబ్బాయ్, ఓంకార్, పత్రాశ్రీనివాస రావు ,గుడిమెట్ల ఎల్లయ్య, శ్రీమన్నారాయణ, బాజీ, గోపీ తదితరులు పాల్గొన్నారు..

# మహిళల భద్రతే మా లక్ష్యం : శక్తి టీమ్స్

**గుంటూరు క్రైమ్, జనవరి17,ప్రభాతవార్త :** మహిళలు,చిన్నారుల రక్షణ, భద్రతే మా ప్రాధాన్య లక్ష్యం అని, శక్తి బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతోందని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలియజేశారు.మహిళలు, చిన్నారుల రక్షణ,భద్రతను మరింత పటిష్టం చేయడానికి గుంటూరు జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాల ద్వారా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ వెల్లడించారు.గడచిన మూడు నెలల్లో జిల్లాలోని స్కూళ్లు, కాలేజీలు, ప్రజా ప్రదేశాల్లో మొత్తం 99 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, బృందాలు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి.ప్రతి బృందంలో సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఇన్‌చార్జిగా, ఐదుగురు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్,హోమ్ గార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు.ఈ బృందాల కార్యకలాపాలు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పర్యవేక్షణలో, జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.బృందాలు స్కూళ్లు, కాలేజీలు, పని ప్రదేశాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.ఈవ్ టీజింగ్, యాప్‌లు ప్రజల మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయించబడ్డాయి. శక్తి టీమ్స్ ముఖ్య లక్ష్యాలు:మహిళలు, చిన్నారులపై వేధింపులు, దాడులు, అదృశ్యాలు, మోసపూరిత వివాహాలు వంటి నేరాలను నిరోధించడం.శక్తి యాప్,డయల్ 112 ద్వారా వచ్చే అత్యవసర కాల్స్‌కి వేగంగా స్పందించి రక్షణ సహాయం అందించడం.విద్యార్థులు, మహిళలు మరియు ప్రజలకు తమ హక్కులు, భద్రతా చట్టాలపై అవగాహన కల్పించి, శక్తి యాప్ వినియోగాన్ని ప్రోత్సహించడం.మహిళలు, బాలికలలో ఆత్మవిశ్వాసం పెంపొందించి భద్రతతో కూడిన స్వేచ్ఛా







సుమారు 2000 మంది విద్యార్థులు,మహిళలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.గుంటూరు జిల్లా వ్యాప్తంగా 08 శక్తి బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి పోలీస్ సబ్ డివిజన్‌కి ఒక్క బృందం చొప్పున, అలాగే గుంటూరు నగరంలో ప్రత్యేకంగా 02 శక్తి లైంగిక వేధింపులు, ఆకతాయిల దుర్వ్యవహారం వంటి నేరాలను అరికట్టడంతో పాటు, శక్తి యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు తక్షణ స్పందన, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, మహిళా సాధికారత దిశగా నిరంతరం కృషి చేస్తున్నాయి.గత మూడు నెలల్లో 821 శక్తి వాతావరణం కల్పించడం."మహిళలు చిన్నారుల భద్రత పట్ల పోలీసులు నిత్యం కట్టుబడి ఉన్నారు. శక్తి బృందాలు నిరంతరం ప్రజల వద్దకు చేరుకుంటూ అవగాహన పెంపొందిస్తున్నాయి" అని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పేర్కొన్నారు.

# రేపల్లె పాతబస్తీలో ప్రయాణీకుల పాట్లు

స్పందించని అధికార యంత్రాంగం

**రేపల్లె-ప్రభాతవార్త**

రేపల్లె ఆర్టీసీ బస్‌స్టేషన్ నుంచి బయల్దేరే బస్సులు రింగురోడ్ సెంటరు మీదుగా ఓల్డు టౌన్‌కు చేరేంత వరకూ ప్రయాణీకులు రహదారిపైనే నిలబడాల్సి వస్తోంది.పేరుకు మాత్రమే అంకమ్మ చెట్టు బస్ స్టాఫ్.బస్ షెల్టర్ మాత్రం లేదు.ప్రయాణీకులకు రోడ్డే దిక్కు.బస్సులు ఆగే ప్రదేశంలో వేచి ఉండేందుకు కూర్చోవడానికి బెంచీలు,కుర్చీలు ఉండవు.రద్దీ ప్రదేశం కారణంగా ప్రైవేటు వాహనాలను తప్పించుకుంటూ ఓ పక్కకు నిలబడాల్సిందే.వాహనాల రాకపోకలకు తగ్గట్టు సర్దుకు పోవాల్సిందే.బస్సు వస్తున్నప్పుడు స్పష్టంగా చూసేందుకు ప్రయాణీకులు సురక్షితంగా ఉండేందుకు భద్రత ఏర్పాట్లు



లేవు.ఎండ,వాన,గాలి వంటి వాతావరణ పరిస్థితుల నుంచి ప్రయాణీకులను కాపాడేందుకు బస్ షెల్టర్ ఉండాలి.అయితే రేపల్లె పాతబస్తీలో బస్ షెల్టర్ లేని కారణంగా ప్రయాణీకులు పడరానిపాట్లు పడుతున్నారు.వర్షాకాలంలో అయితే తడిచిపోతుంటారు.ఎండను తట్టుకోలేక నీడను వెతుకుతుంటారు. బస్‌స్టాప్‌లను ప్రయాణీకుల కోసం సౌకర్యవంతంగా ఉపయోగకరంగా ఉండాల్సిన షెల్టర్ ఏర్పాటుపై అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.బస్సు రాకపోకల సమయాలు,మార్గాల సమాచారం ఓల్డుటౌన్‌లో బస్సుల కోసం వేచిఉండే ప్రయాణీకులకు తెలియడంలేదు.ఎప్పుడు తాము ప్రయాణించాల్సిన బస్సు వస్తే అప్పటి వరకు వేచిఉండి ప్రయాణించడానికి అలవాటుపడిపోయారు.రేపల్లె,మచిలీపట్నం,అవనిగడ్డ,చీరాల డిపోలకు చెందిన బస్సులు ఓల్డుటౌన్‌లోని అంకమ్మచెట్టు బస్‌స్టాప్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి.అంకమ్మ చెట్టు బస్‌స్టాప్ వద్ద నుంచి చీరాల,బాపట్ల,తెనాలి ,విజయవాడ,గుంటూరు ప్రాంతాలకు వెళ్ళాల్సిన బస్సులు రేపల్లె-భట్టిప్రోలు మార్గంలో వెళ్తున్నాయి. విజయవాడకు వెళ్ళే కొన్ని బస్సులు పేటేరు,ఓలేరు, ఎదవులివర్రు,వెల్లటూరు మీదుగా,విజయవాడ కరకట్ట బస్సులు పెనుమూడి,రావిఅనంతవరం ,వెల్లటూరు, దోనేపూడి,కొల్లూరు, కృష్ణానది కరకట్ట వైపుగా, విజయవాడ ఆర్డినరీ బస్సులు పెనుమూడి మీదుగా వెల్లటూరుకు చేరుకుని కొల్లూరు,వేమూరు,తెనాలి మీదుగావెళ్తున్నాయి. మచిలీపట్నం,నాగాయలంక,అవనిగడ్డ బస్సులు పెనుమూడి-పులిగడ్డ వారధి మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి.నాలుగు మార్గాలలో ప్రయాణించే ప్రయాణీకులు వేచి ఉండేందుకు బస్ షెల్టర్ నిర్మించాలి.అదే విధంగా టాయిలెట్స్ సదుపాయం కల్పించాలని ఆర్టీసీ ప్రయాణీకులు కోరుతున్నారు.షుగరు వ్యాధితో బాధపడేవారు, వృద్ధులు,మహిళలను దృష్టిలో ఉంచుకుని టాయిలెట్స్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యతను అధికారులు గుర్తించాలి.పూర్వం రేపల్లె పట్టణం పాతబస్తీ స్థానంలో ఉండేది.పట్టణం విస్తరించే సరికి ఓల్డ్‌టౌన్‌గా ఉదహరిస్తున్నారు.అప్పట్లో ఓ సినిమా థియేటర్,రేపల్లె బస్ డిపో ఓల్డుటౌన్‌లోనే ఉండేవి. కాలగమనంలో ఆ సినిమా థియేటర్ మూతపడింది. జమీందారీ కోటలో కొనసాగుతున్న ఆర్టీసీ బస్ డిపో రైలుపేటకు మారింది.అప్పట్లో ఓల్డుటౌన్ ప్రయాణీకులకు ఆర్టీసీ పరంగా మెరుగైన సదుపాయాలు లభించేవి.ఇప్పటి పరిస్థితులు ప్రయాణీకులు మెచ్చుకునేలా లేవు.

**భట్టి ప్రోలులో బస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి..**

వేమూరు నియోజకవర్గంలోని వెల్లటూరులో ఉన్నవిధంగానే భట్టి ప్రోలులో బస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వెల్లటూరు బస్ స్టేషన్‌లో బస్సులు ఆగి వెళ్ళే విధంగా ఫ్లాట్ ఫారమ్స్ ఏర్పాటు చేశారు.బస్సులు ఆగే ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. ఆర్అండ్‌బి రహదారి ఎత్తు పెరగడంతో బస్ స్టేషన్ ప్రాంగణం లోతట్టుగా మారింది. మెరక చేసే విధంగా అభివృద్ధి పనులు పూర్తిచేయాల్సి ఉంది. భట్టిప్రోలులో కూడా బస్ స్టేషన్ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాల్సి ఉంది.ఎండా కాలం,వర్షాకాలం బస్సుల కోసం వేచిఉండేందుకు ప్రయాణీకులకు తిప్పలు తప్పటంలేదు.ఎంతసేపైనా నిలబడాల్సిందే. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల పనులపై భట్టిప్రోలు వచ్చి వెళ్తుంటారు.ఆర్టీసీ పరంగా ఇక్కడ కూడా బస్సుల రాకపోకల సమాచారాన్ని తెలియజేసే ఎటువంటి సూచికలు లేవు. రేపల్లె,వెల్లటూరు,తెనాలి,చెరుకుపల్లి ప్రాంతాల వైపుకు బస్సులు రాకపోకలు సాగించేందుకు కూడలిగా భట్టిప్రోలు ఉన్నందున బస్ స్టేషన్ ఏర్పాటు ఆవశ్యకతను ప్రయాణీకులు గుర్తుచేస్తున్నారు.

## ముగిసిన మూడు రోజుల అవగాహన సంక్రాంతి వేడుకలు

గుంటూరు కల్చరల్,జనవరి 17,ప్రభాతవార్త : అవగాహన సంస్థ మూడు రోజుల పాటు ఉత్సాహంగా,ఉల్లాసంగా నిర్వహించిన సంక్రాంతి వేడుకలు శనివారంతో ముగిశాయి.ఈ వేడుకలకు ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అవగాహన సంస్థ ప్రధాన పండుగలను ఇలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు .ప్రధానం నవ్వూ-నవ్వించు కార్యక్రమాలతో సభ్యులకు ఆనందం ఆహ్లాదం కలిగించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో అఖిల భారత మూర్ఖుల దినోత్సవం,పిసినారులు వర్ధిల్లాలి,ఆనందోబ్రహ్మ,కామెడీ స్కిట్స్ అందర్నీ కడుపుబ్బ నవ్వించాయి.తెలుగు సాహిత్యంలో హాస్యం పై హాస్యప్రియులు ఆర్.వెంకటేశ్వర్లు,వివి రామ్,జమదగ్ని,పింగళి భాగ్యలక్ష్మీ తదితరులు విశ్లేషణ చేశారు.బసవగుప్తా,ప్రసాద్, రాజేశ్వరీ,తదితరులు జీవన సంగీతపు మధుర రాగాలు పేర మంచి గీతాలు ఆలాపించారు.




**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Sunhemp Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 20.01.2026, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website **www.indiaseeds.com**. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 30.01.2026 till 14.00 hrs and the date of opening technical bid is 30.01.2026 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2025-26/
Date: 17.01.2026

Regional Manager
National Seeds Corporation
Secunderabad


## హత్యకేసులో నిందితులను రోడ్డుపై నడిపించిన 3టౌన్ పోలీసులు



**తెనాలి మున్సిపాలిటీ జనవరి17(ప్రభాతవార్త)::** ఇటీవల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులోని నిందితులను,శనివారం రోడ్డుపై నడిపిస్తూ పోలీస్ స్టేషన్ వరకు తీసుకువెళ్లిన 3టౌన్ సిఐ సాంబశివరావు మరియు సిబ్బంది.వివరాల్లోకి వెళితే పట్టణంలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెంచుపేట అమరావతి ప్లాట్స్ లోని లెక్చరర్స్ కాలనీ నందు హతుడు ఫయాజ్ అహ్మద్ హిమబిందు అనే మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. అయితే సదరు మహిళ పట్టణంలోని ముత్యంశెట్టి వారిపాలెం కి చెందిన క్రాంతి కిరణ్ మరికొందరితో కలిసి వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది.అది ఇష్టంలేని ఫయాజ్ అహ్మద్ ఆ వృత్తిని మానుకోమ్మని పలుమార్లు చెప్పగా, ఆగ్రహించిన క్రాంతి కిరణ్ తన మిత్రులు ఐదుగురితో కలుపుకొని ఫయాజ్ అహ్మద్ ని గత ఆదివారం అర్ధరాత్రి లెక్చరర్స్ కాలనీలోని హిమబిందు ఇంటి వద్ద నుండి వస్తున్న ఫయాజ్ అహ్మద్ ను దారికాచి బండరాలతో మోది హత్య చేశారు.ఈ క్రమంలో విచారణలో భాగంగా త్రీటౌన్ పోలీసులుశనివారం నిందితులు ఆరుగురు లో నలుగురిని అరెస్టు చేసి, వారు ఏ విధంగా హత్యకు పాల్పడ్డారో సీన్ రీక్రియేషన్ నిర్వహించారు.అనంతరం నిందితులు నలుగురిని చెంచుపేట పోలీస్ బొమ్మ వద్ద నుండి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నడిరోడ్డుపై నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి చేరుకొని నిందితులను గమనిస్తూ పోలీసుల చర్యలపై హర్షం వ్యక్తం చేశారు.ఎవరైనా నేరాలకు పాల్పడినా,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే పనిలేదని పరోక్షంగా ప్రజల్లోకి బలమైన సంకేతాలను తీసుకువెళ్లారు 3 టౌన్ పోలీసులు.

# తురకపాలెంలో టిడిపి జెండా ఆవిష్కరణ

## పాల్గొన్న ఎంపి శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే 'కన్నా'

ముప్పాళ్ళ, జనవరి 17, ప్రభాతవార్త: ముప్పాళ్ల మండలం తురకపాలెం గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామం నందు గల పునీత పాదువపురి



అంతోనీ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న కూటమి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఘనంగా. శ్రీకృష్ణదేవరాయలు 556వ జయంతి

నరసరావుపేట, జనవరి 17, ప్రభాతవార్త: శ్రీకృష్ణదేవరాయలు . 556 వ. జయంతిని వేడుకలను



శనివారం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట నియోజకవర్గ. కృష్ణదేరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో. వక్తలు మాట్లా డుతూ. దేశభాషల నందు తెలుగు లెస్స. చాటి చెప్పిన మహ నీయుడు. గుడిలో బలులు చెరువులు . తవ్వించి. ఎన్నో మంచి కార్యక్రమాలు చేశర న్నారు. గొప్ప పరిపాలన దక్షుడుగా. పేరు పొందిన రాజు. కృష్ణదేవరాయలు గారి జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం. నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యమ్రంలో. కాపు సంఘ నాయకులు. రాయల శ్రీనివాసరావు, రామ్మోహన్. మంచాల తిరుపతిరావు. దామా శ్రీనివాసరావు, కిష్టంశెట్టి గోవిందరావు, వెలిదండిశివ, రామకోటేశ్వరావు. ఎర్రంశెట్టి నరహరి, కొండలు. తిరుమల శెట్టి శ్రీనివాసరావు. ఆళ్ల శ్రీనివాసరావు, జగన్నాథం. టీవీ9 ప్రసాద్, అద్దేపల్లి ఆనందబాబు. గుప్తా శ్రీకాంత్, పుల్లారావు, తదిరులు నివాళులర్పించారు. అనంతరం. స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..

# బాల్యవివాహాల నిషేధ చట్టం పై అవగాహన సదస్సు



నరసరావుపేట, జనవరి 17, ప్రభాతవార్త: నరసరావుపేట పట్టణంలోని 12వ వార్డు సచివాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్యానెల్ న్యాయవాది ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులున్నారు. చిన్న వయసులోనే పెళ్లిళ్ల చేయడం ద్వారా వారి భవిష్యత్తును ఆరోగ్యాన్ని బుగ్గిపాలు చేస్తున్నామన్నారు. బాల్య వివాహం ఒక సామాజిక నేరమన్నారు. దీన్ని అరికట్టడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం నేరమన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన తల్లి, బిడ్డల ప్రాణాలకి ముప్పు వాటిల్లుతుందన్నారు. పెళ్లి కారణంగా బాలికలు చదువుకు దూరం అవుతున్నారన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే చైల్డ్ లైన్ నెంబర్ 1098 లేదా 100 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు, సచివాలయ సిబ్బంది, ఎల్సిపిఓ జె ప్రశాంతి, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి కే శైలజ, సోషల్ వెల్ఫేర్ అధికారి కే సంతోష్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం జోజమ్మ, వన్ టౌన్ పోలీసులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, పారా లీగల్ వాలంటీర్లు, నీడ్స్ ఎన్జీవో ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చేపట్టిన సీతారాంపురం తండావాసులు

## ఉద్యోగులు, తండా మహిళలు యువకులు సమష్టిగా ముందడుగు

బొల్లాపల్లి, జనవరి17, ప్రభాతవార్త: మండలంలోని సీతారాంపురం తండా గ్రామ ఉద్యోగులు, పెద్దలు, యువకులు, మహిళలు కలిసి అభివృద్ధి పనులు చేపట్టారు. స్వయం సహాయక సంఘాలను కూడా భాగం చేస్తూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. సామాజిక సమస్యలు, అదేవిధంగా గ్రామంలో చట్ట వ్యతిరేక పనులను వ్యతిరేకిస్తూ



గ్రామానికి చెడ్డ పేరు తీసుకువచ్చే వారిపై కఠినమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని సీతారాంపురం తండా ఉద్యోగుల సేవా సంఘం పిలుపునిచ్చింది. అదేవిధంగా గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నాయి. ఇటువంటి సంఘాలు గ్రామంలో అభివృద్ధి బాటలో నడిపిస్తాయని సీతారాంపురం తండా గ్రామ అభివృద్ధి సంఘం పిలుపునిచ్చింది. సీతారాంపురం తండాలోని యువకులు గ్రామ అభివృద్ధికి ముందుండి పనిచేస్తు యువకులు గ్రామ పనుల్లో చురుకుగా



పాల్గొంటూ మార్గదర్శకత్వం వహిస్తున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ యువతను గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి గోవిందు నాయక్, బొల్లాపల్లి ఎంపిడివో గౌస్ తదితరులు పాల్గొని ముగ్గుల పోటిలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు.

# లిఫ్ట్ ఇచ్చి...వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు చోరీ



పెదకూరపాడు, జనవరి 17, ప్రభాతవార్త: 75 తాళ్లూరు గ్రామానికి చెందిన ఈదా సామ్రాజ్యం బైక్ పై వెళ్తున్న వ్యక్తిని లిఫ్ట్ అడిగి జలాలపురం వైపు ఉన్న తన పొలానికి వెళ్ళింది. దిగిన వెంటనే ఆమె మెడలో ఉన్న మూడున్నర శబరీలు బంగారాన్ని లాక్కుని బైక్ వ్యక్తి ఉడాయించాడని ఆమె తెలిపింది. పరస యూటర్నింగ్, సమీప ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలు ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, పిసి యానాది పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



# మహాశివరాత్రి తిరుణాళ్ల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, జనవరి 17, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి వార్షిక తిరుణాల మహోత్సవానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం ఉయం పరిశీలించారు. ఈసందర్భంగా కోటప్పకొండలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన



పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా కోటప్పకొండ ఘాట్ రోడ్డు, భక్తులు స్నానం చేసే చిలకలూరిపేట మేజరు ప్రాంతం, భక్తులు బోటింగ్ చేసే ప్రదేశం, ఘాట్ రోడ్డు, పార్కులు, అలాగే కొండపై తిరుణాల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గరగా పరిశీలించారు. గత సంవత్సరం 25 లక్షల మంది భక్తులు తిరునాళ్లకు హాజరైన నేపథ్యంలో, ఈ సంవత్సరం మరింత రద్దీ ఉండే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధం, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని అధికారులను ఆదేశించారు. కోటప్పకొండ తిరుణాలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, ఆలయ అధికారులు, పోలీసు శాఖ సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో దాసరి చంద్ర శేఖర్, బండారుపల్లి విశ్వేశ్వరరావు, హనుమంతరావు, కడియాల తాండవ కృష్ణ, మన్నాన్ షరీఫ్, రామకృష్ణ, లింగాల వీరప్పయ్య, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ముస్లిం ఖబరస్తాన్‌లో మెగా శానిటేషన్ డ్రైవ్

నరసరావుపేట, జనవరి 17, ప్రభాతవార్త: నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో గల ముస్లిం మైనారిటీల ఖబరస్తాన్లో శనివారం సాయంత్రం మెగా సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పారిశుధ్య కార్మికులు పాల్గొని విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఖబరస్తాన్లో పారిశుద్ధ్యం మెరుగు పరచడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీధిలైట్ల ఏర్పాటు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సదుపాయాల కల్పన, పరిసర ప్రాంతాల శుభ్రత వంటి పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి వర్గానికి సమానంగా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, మైనారిటీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ మీరావలి, క్రాంతి కుమార్, షేక్ రఫీ, ఖబర్ స్థాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను జయప్రదం చేద్దాం: ఎమ్మెల్యే 'జూలకంటి'



మాచర్ల, జనవరి 17 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా జయప్రదం చేయాలని చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అన్ని మండలాల్లో మహనీయుడిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించాలని కోరారు. అన్ని విగ్రహాల వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా జరపాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రెవెన్యూ అర్జీలపై విచారణ జరిపిన తహశీల్దారు

మాచర్ల, జనవరి 17 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు రెవెన్యూ క్లినిక్‌లో నమోదైన అర్జీలను తహశీల్దారు స్వయంగా పరిశీలించారు. మాచర్ల మండల సర్వేయరు, మాచర్ల, రాయవరం గ్రామ రెవెన్యూ అధికారులు విచారణలో పాల్గొ న్నారు. శనివారం మాచర్లలోని



బ్రహ్మనాయుడు చెరువును పరిశీలించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి అర్జీలపై చర్యలు తీసుకుంటామని తహశీల్దారు కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆరుముళ్ల నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పుల బాధలు తాళలేక యువకుడు ఆత్మహత్య

మాచర్ల, జనవరి 17 ప్రభాతవార్త: అప్పుల వేధింపులు తాళలేక మాచర్ల పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మాచర్ల నెహ్రూనగర్‌కు చెందిన కారు మెకానిక్ జుజ్జూరు సుభాని (30) తన నివాసంలో ఉరివేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సహాయంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సుభాని మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సుభాని ఆత్మహత్యకు వడ్డీ వ్యాపారి వేధింపులే కారణమని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. అప్పు విషయంలో తరచూ వేధింపులు, ఒత్తిడి ఎదురవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 20న అమ్మవారికి ప్రత్యేక పూజలు

గురజాల, జనవరి 17 ప్రభాతవార్త : పట్టణంలో వేంచేసియున్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈనెల 20వ తేదీన అమ్మవారి ఆత్మార్పణ దినంను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవస్థాన అధ్యక్షుడు మూర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 7 గంటలకు ఆర్యవైశ్య పతాకావిష్కరణ, ఆర్యవైశ్య అమరజీవుల గీతాలాపన జరుగుతుందన్నారు. అమ్మవారికి కుంకుమార్చన, నగరేశ్వరస్వామికి అభిషేకాలు, అగ్నిగుండ పూజలు, లలితా పారాయణ పఠనం, పూర్ణాహుతి తదితర పూజాధికాలు జరుగుతాయన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన దలచిన ఆర్యవైశ్య దంపతులు సోమవారం లోగా కొత్తా సత్యనారాయణను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

# వ్యక్తిగత మనస్పర్ధలతోనే దాడులు: డీఎస్పీ జగదీష్

గురజాల, జనవరి 17 ప్రభాతవార్త : పిన్నెల్లి గ్రామంలో ఈనెల 10వ తేదీన మందా సాల్మన్, మోటమర్రి పేతురులు వ్యక్తి మనస్పర్థలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని గురజాల డీఎస్పీ జగదీష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ దాడులపై మాచవరం పోలీస్ స్టేషన్లో కౌంటర్ కేసులు నమోదయ్యాయన్నారు. కాగా తలకు గాయం కావడంతో మందా సాల్మన్ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఈనెల 15వ తేదీన మరణించారన్నారు. ఈ సంఘటన పూర్తిగా వ్యక్తిగతమైనదన్నారు.

# మందా సాల్మన్ కుటుంబానికి వైకాపా అండగా ఉంటుంది

## -నిరసన ర్యాలీలో పార్టీ నేతలు

నరసరావుపేట, జనవరి 17, ప్రభాతవార్త: గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామంలో హత్యకు గురైన సాల్మన్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ నేతలు పట్టణంలో శనివారం ఆందోళనకార్యక్రమంనిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎవరైతే పోలీసులు ఈ హత్యలకు దాడులకు పాల్పడిన వారికి అండగా నిలుస్తున్నారో వారిపై సిబిఐ దర్యాప్తు చేస్తామని నేతలు హెచ్చరించారు. వారికి శిక్ష పడేదాకా పోరాటం చేస్తామని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పిన్నెల్లి గ్రామంలో తెలుగుదేశం వర్గీయుల చేతిలో హత్య గావింపబడ్డ మందా సాల్మన్ మృతికి కారుకులైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని పట్టంలోని అంబేద్కర్ గారి విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా పర్యవేక్షకులు పి. గౌతంరెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరి శంకర్రావు, గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి లు మాట్లాడుతూ మంద సాల్మన్ ని అన్యాయంగా, అక్రమంగా పిన్నెల్లి గ్రామంలో హత్య



చేశారన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా ఒకసారి ఫ్యాక్ట్స్ లోకి వెళ్తే, ఒక మనిషిని చంపి తిరిగి చంపిన వాళ్ళ కంప్లైంట్ మీద చంపబడ్డ కుటుంబం మీదనే కేసుపెట్టరన్నారు. సాల్మన్ కుటుంబం మీద 324(సెక్షన్) కేసు పెట్టారు. దోషుల మీద కేసు ఎప్పుడు పెడతారు? ఆయన హాస్పిటల్ లో సీరియస్ గా ఉండి, ఈయన బతకడు అనుకున్న తర్వాతనే ఎవరైతే దోషులు ఉన్నారో వాళ్ళ మీద కేసులు



పెట్టడం జరిగిందన్నారు. దాడికి కారణమైన వాళ్ళ మీద నాన్ బెయిలబుల్ సెక్షన్లు పెట్టకుండా, బెయిలబుల్ సెక్షన్లు పెట్టి ఎ ా ళ ు ు క కొమ్ముకాసినందుకు సి.ఐ ని, ఎస్.ఐ ని అరెస్ట్ చేయాలన్నా రు. అట్లానే మేము కోరేది ఏంటంటే, ఈరోజు ఈ రాష్ట్రంలో సాల్మ న్ లాంటి ఎంతోమంది దళితుల మీద దాడులు జరుగుతున్నాయి ముఖ్యంగా ఏలూరు జిల్లాలో దాడి జరిగింది, కాకినాడలో గ్రామ బహిష్కరణ చేశారు. ఇదే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజవర్గం పిఠాపురం నియోజకవర్గంలో దళితులను బహిష్కరణ చేశారు. రాష్ట్రంలో దళితుల మీద అన్యాయంగా దాడులు చేస్తూ అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ దాడుల్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నానమని ,రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రానున్నని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేసులు పెట్టిన పోలీసులు ఉన్నారో వాళ్లందరి మీద సిబిసిఐడి కానీ సిబిఐ దర్యాప్తు కానీ వేసి ,వీళ్ళంర్నీ సర్వీస్ నుంచి తొలగించే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పార్టీ కార్యకర్తలందరూ సమైక్యంగా ఉండి పోరాటం చేయాలని మంద సాల్మన్ గారి కుటుంబానికి న్యాయం చేసేంత రకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నా రు. ఎవరైతే పిన్నెల్లి గ్రామము విడిచి వేరే గ్రామాలకు వెళ్లి బతుకుతున్నారో, వాళ్ళందర్నీ ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకొని తిరిగి గ్రామానికి తీసుకొచ్చేదాకా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఒక దళిత వ్యక్తి మంద సాల్మన్ గారు చనిపోతే ఆ భౌతిక దేహాన్ని కూడా దహన సంస్కారాలు చేయకుండా ఆపే కార్యక్రమం ఈ కూటమి ప్రభుత్వం చేసిందని ఇదేమి రాజ్యాంగం అని ప్రశ్నించారు ?వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు నిన్న మరణించిన మంద సాల్మన్ గారి కుటుంబ సభ్యులతో మాట్లాడటం జరిగిందని ,వారికి ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం జరిగిందని జిల్లాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యావత్తు ఆకుటుంబానికి అండగా ఉంటుంని వైకాపా నేతలు తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పార్టీలో కష్టపడ్డ వారికి కేంద్ర,రాష్ట్ర కమిటీల్లో పదవులు:

## నంబూరు శంకరరావు

పెదకూరపాడు, జనవరి 17, ప్రభాతవార్త: ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు లో మాజీ ఎంపీటీసీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత షేక్ రక్త పరీక్ష రఫీ గృహంలో శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కేంద్ర, రాష్ట్ర కమిటీ లో పదవులు పొందిన నేతలకు సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ క్రోసూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈద సాంబిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కలిసికట్టుగా పనిచేసి జగనన్నను మళ్లీ సీఎం చేద్దామనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు కేంద్ర, రాష్ట్ర, జిల్లా, వివిధ



విభాగాలలో పార్టీ పదవులు అందించిన మాజీ సీఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అనేక పదవులు నియోజకవర్గానికి రానున్నాయన్నారు. పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. పదవుల పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వెంప జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ ఆఖరి శ్వాస వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి కేంద్ర కమిటీ సభ్యుడిగా పదవులు అందించిన మాజీ సీఎం



వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కి కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పక్కల సూరిబాబు మాట్లాడుతూ వెంప జ్వాలా నరసింహారావు నిబద్ధతగల నేతగా కొనియాడారు. ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో వెన్నుదన్నుగా నరసింహారావు, సాంబిరెడ్డి నిలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు వెంప జ్వాలా నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూరిబాబు, ఈదా సాంబిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కొండవీటి కోటేశ్వరరావు లను మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తో కలిసి మాజీ ఎంపీటీసీ రక్త పరీక్ష రఫీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ కార్యదర్శి సినిమా హాల్ జానీ, షేక్ చిన్న బుడా, మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్ లతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల జడ్పిటిసి కంకణాల స్వర్ణ శివాజీ, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు అంచూరు హనీమిరెడ్డి, అమరావతి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భవిరిశెట్టి హనుమంతురావు , మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల కోటేశ్వరరావు, మాగులూరి అనిల్ కుమార్, బెల్లంకొండ మండల నాయకులు చింతా రెడ్డి సాయి రెడ్డి, తెనాలి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రాజేంద్ర, గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, గణేష్ మాధవరావు, పఠాన్ షారుక్ ఖాన్, కంచర్ల అచ్యుతరావు, కొండమీద వెంకటేశ్వర్లు, రహీం, గుడిపూడి అశోక్, షేక్ మహమ్మద్ అలీ, కరీం మాస్టర్, కంచర్ల గోవిందరావు, ఇంటూరు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె ఎస్ఐగా శ్రీరాజ్యలక్ష్మి



**రేపల్లె, జనవరి 17, (ప్రభాతవార్త):** రేపల్లె మహిళా ఎస్ఐగా డి.వెంకట శ్రీరాజ్యలక్ష్మిని నియమిస్తూ బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఉత్తర్వులు జారీచేశారు. శనివారం రేపల్లె పోలీస్ స్టేషన్లో సిఐ మల్లికార్జునరావుకు వెంకట శ్రీరాజ్యలక్ష్మి రిపోర్ట్ చేశారు. అనంతరం విధులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళా ఎస్ఐ శ్రీరాజ్యలక్ష్మి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో శక్తివంచన లేకుండా పనిచేస్తానని వెల్లడించారు.



# బాపట్ల జిల్లా వార్త

## ప్రతిభావంతులకే ప్రభుత్వ ఉద్యోగం



**రేపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:** విద్యలో రాణించే ప్రతిభావంతులకే ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుందని ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయిని రాగం మాధవి అన్నారు. మండలంలోని పేటేరు గౌడపాలెంలో మహిళలకు ముగ్గుల, విభిన్న ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ఇటీవల జరిగిన డిఎస్సీ నియామకాలలో జిల్లా స్థాయిలో 66వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం పొందిన పల్లవి అభినందనీయురాలన్నారు. పల్లవిని ఆదర్శవంతంగా తీసుకుని ఉద్యోగ లక్ష్యాలను సాధించుకోవాలని ఆమె సూచించారు. సంక్రాంతి పర్వదినాలలో హరిదాసులు, గంగిరెద్దులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడినందున తెలుగు సాంప్రదాయాలను పరిరక్షింపకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.నేతాజీ పురపాలకసంఘం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని రాగం మాధవి ప్రవీణ మాట్లాడుతూ తెలుగు పండుగలు సంస్కృతి,సాంప్రదాయాలకు కీలకమని చెప్పారు.ముగ్గుల పోటీల ద్వారా మహిళలలోని సృజనాత్మక శక్తి పెరుగుతుందని స్పష్టం చేశారు.పోటీలకు న్యాయ నిర్ణేతలుగా మాధవి,ప్రవీణ వ్యవహరించారు.వివిధ పోటీలలో ప్రధమ,ద్వితీయ,తృతీయ స్థానాలను సాధించిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.ప్రతిభావంతురాలైన పల్లవిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్.రవికిషోర్,వీరంకి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల,జనవరి17,ప్రభాతవార్త:** అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై ఎంపీడీవోలు, ఎంఈఓ లతో శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష్యం మేరకు మార్చినాటికి 51,786 మంది వయోజనులకు అక్షరాభ్యాసం చేయాలన్నారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విద్యార్థుల బయోమెట్రిక్ నవీకరణ 7,651 పెండింగ్ లో ఉందని, తక్షణమే లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. తల్లికి వందనం పథకం కింద 650 మందికి సాంకేతిక సమస్యలతో నగదు అందలేదని, వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లాలో 685 మంది డ్రాప్ అవుట్స్ ఉన్నట్లు గుర్తించామని, విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాలలకు ఎందుకు వెళ్లడం లేదో విచారణ జరపాలని ఆదేశించారు. ఈ అంశంపై అధికారులలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఎంపిక చేసిన కుటుంబాల సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది ఆన్ లైన్ హాజరు కచ్చితంగా ఉండాలన్నారు. వివిధ రకాల పన్నుల రూపంలో వచ్చిన నగదను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్ రద్దు చేస్తామన్నారు. కలెక్టర్ ద్వారా అనుమతి ఉన్న వారికి మాత్రమే డిప్యూటేషన్ లు ఉంటాయని, మిగిలినవన్నీ రద్దుచేసి వారి స్థానంలో పనిచేయాలన్నారు. సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.. ఆ సమయంలో గైర్హాజరు ఉంటే వారిపై తక్షణమే చర్యలు ఉంటాయని సూచించారు. ఈ సమావేశంలో



వయోజన విద్య జిల్లా నోడల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో పూర్తిగా పేపర్‌లెస్ విధానంలోనే అన్ని సేవలు అందించాలి : ఎస్పీ

**బాపట్ల,జనవరి17,ప్రభాతవార్త:** భవిష్యత్తులో పేపర్ వినియోగం లేకుండా సాంకేతికత ద్వారానే పోలీస్ శాఖ సేవలు అందించడంలో ఈ ఆఫీస్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. ప్రభుత్వ పరిపాలనలో భాగంగా ఈఆఫీస్ విధానంపై



బాపట్ల జిల్లా ఎస్పీ శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్, డిపిఓ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో సిబ్బంది సౌకర్యార్థం మరియు పారదర్శక సేవలు అందించేందుకు ఈఆఫీస్ విభాగం ఎంతగానో దోహదపడుతుందన్నారు. భవిష్యత్తులో కాగితాన్ని ఉపయోగించకుండా కేవలం సాంకేతికత ద్వారానే వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని దీనికి సంబంధించి డి.పి.ఓ అధికారులకు పలు సూచనలు అందించారు.జిల్లాలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, డిఎస్పీ కార్యాలయాలు మరియు జిల్లా పోలీస్ కార్యాలయం ఇలా ప్రతి విభాగం ఈఆఫీస్‌తో అనుసంధానం కాబోతున్నాయన్నారు. దీనివల్ల ఎటువంటి పేపర్ ఉపయోగించకుండా అత్యంత వేగంగా, పారదర్శకంగా ఫైళ్ల కదలిక ఉంటుందన్నారు.ఇప్పటికే పోలీస్ శాఖలో ఎంప్లాయి సర్వీస్ మాడ్యూల్స్ ప్రక్రియను 100 పూర్తి చేసిన మొట్టమొదటి జిల్లాగా బాపట్ల పోలీస్ శాఖ నిలిచిందన్నారు. ఈ విధానం అమలులోకి రావడం వల్ల సిబ్బందికి కావాల్సిన సెలవులు మరియు ఇతర సేవలు అన్నీ అంతర్జాల వేదికగానే అందుతాయని, దీనివల్ల సిబ్బందికి సమయం ఆదా అవ్వడమే కాకుండా కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రయాణ భారం కూడా తగ్గుతుందన్నారు. ఫైల్స్ పోతాయనే ఆందోళన ఉండదని, ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు పెండింగ్‌లో ఉన్న సమస్యలపై పర్యవేక్షణ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రక్రియపై సిబ్బందికి త్వరలోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు,సోషల్ మీడియా సెల్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ,మరియు ఇతర పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

**నిజాంపట్నం, జనవరి 17, ప్రభాతవార్త :** మండలంలోని అడవులదీవి శివారు కాటూరివారిపాలెంలో సంక్రాంతి సందర్భంగా



నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలైన వారికి శనివారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి అడవులదీవి వర్షిత మెడికల్స్, ద్వితీయ బహుమతి కాటూరి భవానీశంకర్, తృతీయ బహుమతి , 4వ బహుమతులు అందజేశారు. పోటీలలో పాల్గొన్న 25 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో వి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నమయ్య కీర్తనలు

**నగరం,జనవరి17,ప్రభాతవార్త:** వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నమయ్య కీర్తనలతో అలరించారు.శనివారం నగరంలోని శ్రీగిరిపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని ప్రత్యేక అలంకరణతో అర్చకులు కోగంటి శ్రీనివాసాచార్యులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఏటకూరు గ్రామానికి చెందిన బాలయ్య, నురాధ భక్త బృందం అన్నమాచార్య కీర్తనలు



అలపించి శ్రోతలను అలరింపచేశారు.అనంతరం స్వామివారి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల జగన్‌కుమార్,యల్లాప్రగడ సీతాపతి,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి

**భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరుగుతాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శనివారం తెలిపారు.భట్టిప్రోలు,వెల్లటూరు గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద జరిగే వర్ధంతి కార్యక్రమాలలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## డిఎ బకాయిల చెల్లింపుల్లో అసమానతలు తొలగించాలి

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి17, ప్రభాతవార్త:** కరువు భత్యం బకాయిల చెల్లింపుల్లో అసమానతలు,సాంకేతిక సమస్యలను తొలగించాలని ఎపి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిలా అధ్యక్షుడు జి.మురళీమోహన్ కోరారు.శనివారం ఆయన మాట్లాడుతూ కొందరికేమో ఆరు విడతలు,మరి కొందరికేమో మూడు విడతలు,కొందరికి రెండు విడతలు,ఒక విడత వంతున డిఎలు విడుదల చేయడం సరైన విధానం కాదన్నారు.సాంకేతిక కారణాలు చూపుతూ డిడిఓలు పంపిన కొందరి బిల్లులను ట్రెజరీలో తిరస్కరించారని,కొందరి బిల్లులు అందజేయడంలోనే జాప్యం జరిగిందని ఆయన చెప్పారు.సిపిఎస్ ఉద్యోగులు అందరికీ కరువు భత్యం బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మురళీమోహన్ కోరారు.

## విద్యుత్తు ధరలపై రాష్ట్రవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణ

**తెనాలి మున్సిపాలిటీ జనవరి17(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఈ ఆర్థిక సంవత్సరం 202627 వార్షిక ఆదాయ అవసరాలు మరియు రిటైల్ ధరలపైన, రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ చేయటం కోసం జనవరి 20వ తేదీన ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక కార్యాలయం తిరుపతి నందు, జనవరి 23, 24వ తేదీన విజయవాడలోని హనుమాన్ పేట తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు,అలాగే జనవరి 27వ తేదీన సమావేశ మందిరం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి కార్యాలయం కర్నూల్ నందు, వ్యక్తిగతంగా ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 వరకు తిరిగి మరల 2గంటల నుండి సాయంత్రం 4:30 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయటం జరుగుతుందని, కావున వినియోగదారులు తమ అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరుతూ, ముందుగా డబ్ల్యు డబ్ల్యు.ఏపీఈఆర్సి.ప్రభుత్వ వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలని,దీనితోపాటు ఆయా తేదీల్లో మరియు తెనాలిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో నమోదు చేసుకున్న వారికి సమయం కేటాయించి వారి ఫిర్యాదులను స్వీకరించటం జరుగుతుందని,తెనాలి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కడ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక శిల్పకళా ప్రదర్శన

**తెనాలి టౌన్ జనవరి17(ప్రభాతవార్త):** దివంగత మాజీ ముఖ్యమంత్రి,పద్మశ్రీ,డా॥ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా,పట్టణంలోని ఆటోనగర్ లోగల కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఎన్.టి.ఆర్ కాంస్య, ఐరన్ స్క్రాప్, ఫైబర్ విగ్రహాలతో కూడిన ప్రత్యేక శిల్పకళా ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు ఆయన తనయుడు రవిచంద్రలు తెలిపారు.ఈ ప్రదర్శనలో,జనవరి నెల ఆఖరిలో నారా లోకేష్ నాయుడుపేటలో ఆవిష్కరించనున్న కాంస్య విగ్రహం,అలాగే చంద్రబాబు నాయుడు నియోజకవర్గమైన కుప్పంలో ఆవిష్కరించనున్న ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహాలను ఈప్రదర్శనలో ఉంచినట్లు వారు వివరించారు.ఈ ప్రదర్శనలో ఒక అడుగు నుంచి 11 అడుగుల ఎత్తు వరకు వివిధ పరిమాణాల్లో రూపొందించిన ఎన్.టి.ఆర్ విగ్రహాలతో పాటు, ప్రత్యేక ఆకర్షణగా ఐరన్ స్క్రాప్‌తో రూపొందించిన ఎన్.టి.ఆర్ విగ్రహం,అలాగే



దుర్యోధనుడి పాత్రలో ఎన్.టి.ఆర్‌ను ప్రతిబింబించే విగ్రహాన్ని మండపంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ శిల్పకళా ప్రదర్శన మూడు రోజుల పాటు కొనసాగుతుందని, కళాభిమానులు మరియు నందమూరి అభిమానులు ఉచితంగా ఈ ప్రదర్శనను తిలకించవచ్చని, నిర్వాహకులు కాటూరి వెంకటేశ్వరరావు తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుక

**భట్టిప్రోలు(రేపల్లె),జనవరి17, ప్రభాతవార్త:** భట్టి ప్రోలు మినీ ట్యాంక్ బండ్ వద్ద శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలను శనివారం వివేకానంద విగ్రహ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీకృష్ణదేవరాయలు జీవిత విశేషాలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు, చందులూరి రామకోటేశ్వర రావు, యర్రంశెట్టి కరుణశ్రీనివాసరావు,తిరువీధుల వెంకటేశ్వరరావు, సిహెచ్.మురళీకృష్ణ, వేల్పూరు శ్రీనివాసరావు, జంజనం హేమశంకరరావు,ఎస్.వీరశేఖరరావు, జి.మల్లికార్జునరావు, కె.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమాన

### -తెనాలి రూరల్ సిఐ నాయబ్ రసూల్

**కొల్లిపర, జనవరి 17, ప్రభాతవార్త:** రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా శనివారం కొల్లిపర మండల పరిధిలో ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెనాలి



రూరల్ సిఐ నాయబ్ రసూల్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,తెనాలి డిఎస్పీ జనార్ధన్ రావు ఆదేశాల ప్రకారం కృష్ణా కరకట్ట రహదారి మార్గంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించామని చెప్పారు.నిబంధనలను ఉల్లంఘించిన 12 వాహనాలకు రూ.12,720 అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. హెల్మెట్,సీటు బెల్ట్ వినియోగిస్తున్నారా,మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారా అనే అంశాలపై తనిఖీలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.డ్రైవింగ్ లైసెన్స్,ఆర్సీ బుక్,ఇన్సూరెన్స్,పియుసి సర్టిఫికెట్ తదితర పత్రాలను పరిశీలించినట్లు చెప్పారు. వాహనదారులకు రహదారి భద్రతకు సంబంధించి అవగాహన కల్పించామన్నారు.మితిమీరిన వేగంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే ప్రమాదానికి గురవుతారని,ఇతరుల ప్రాణాలు కోల్పోవడానికి కారకులవుతారని సిఐ నాయబ్ రసూల్ హెచ్చరించారు.హెల్మెట్ ధరించని వారితో హెల్మెట్ ధరిస్తామనే ప్రమాణం చేయించామని ఆయన తెలిపారు.రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు వాహనదారుల సహకారం అవసరమని ఆయన సూచించారు.ఎస్ఐ ఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం సరైన పత్రాలతో డ్రైవింగ్ చేయాలన్నారు.ట్రిపుల్ డ్రైవింగ్,ఓవర్ స్పీడు వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.బాలికలకు వాహనాలు అప్పగించరాదని ఆయన స్పష్టం చేశారు.ప్రజల భద్రతే పోలీసుల కర్తవ్యమని ఆయన చెప్పారు.ఈ తనిఖీలలో కొల్లిపర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అవగాహన..లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,జనవరి 17,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం "ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం--ఆహారమే ఔషధం" అన్న అంశంపై సభ నిర్వహించనున్నారు.జనవరి 18వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జి.రాఘవరావు,సీనియర్ డైటీషియన్ ఆర్.భిక్షపతి ప్రధాన వక్తలుగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.అన్ని జబ్బులకు మూలం మన అస్తవ్యస్థ ఆహార,జీవనశైలి ఎలా కారణం..ఏం తినాలి? ఏం తినకూడదు? అన్న విషయాలపై అవగాహన కల్పిస్తారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలి : ఎంపిడివో విజయలక్ష్మి

**కొల్లిపర, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో సచివాలయాల సిబ్బంది విధులను నిర్వర్తించాలని ఎంపిడివో విజయలక్ష్మి స్పష్టం చేశారు.శనివారం మండలంలోని కొల్లిపర, తూములూరు, బొమ్మువానిపాలెం సచివాలయాలను తనిఖీ చేశారు.రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలతో సలహాలిచ్చారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయంలో ప్రజలు అందజేసే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. సచివాలయాలలోని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.పారిశుధ్యంపై పంచాయతీల కార్యదర్శులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.రహదారి పక్కన చెత్తా చెదారాలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.తడి,పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలని విజయలక్ష్మి సూచించారు.



## పొదుపు సంఘాలకు రూ.20.64 కోట్ల స్త్రీనిధి మంజూరు

**కొల్లిపర, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రతి నెలా డ్వాక్రా మహిళలు విధిగా సమావేశం నిర్వహించుకోవాలని డిఆర్‌డిఎ ఎపిఎం రమాదేవి ఆదేశించారు.శనివారం కొల్లిపరలోని స్త్రీశక్తి భవనంలో పొదుపు సంఘాల సభ్యులు,యానిమేటర్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు.పొదుపు సంఘాల సభ్యులకు




బ్యాంకు రుణాల విషయంలో అవసరమైన సూచనలిచ్చారు.సలహాలు చెప్పారు.ఈ సందర్భంగా రమాదేవి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బ్యాంకు రుణాలతో ఆదాయ వనరులను వృద్ధి చేసుకోవాలన్నారు.418 గ్రూపులకు స్త్రీనిధి కింద రూ.20 కోట్ల 64 లక్షలు మంజూరు చేసినట్లు ఆమె వివరించారు.డ్వాక్రా గ్రూపుల మహిళలు పొదుపు ఎక్కువగా చేస్తే అధికంగా రుణాలు పొందవచ్చునని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో సిసిలు విజయకుమార్,మధు,ఎంఎస్ఎ సీతామహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సాంబయ్య పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చేబ్రోలు(పొన్నూరు), జనవరి 17, ప్రభాతవార్త:** వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు మెండుగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఇవ్వాలని ఆకాంక్షించారు. వైకాపా పాలనకు



తిరుపతి వెంకటేశ్వరస్వామివారికి మొక్కు చెల్లించుకునేందుకు పాద యాత్ర ప్రారంభించిన తొలుచూరి సాంబయ్యకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సాంబయ్య కూటమి ప్రభుత్వం రావాలని కోరుకోవడం, అందుకు సంబంధించి మొక్కుకోవడం ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సాంబయ్య పాదయాత్ర సాఫీగా సాగాలని, శ్రీ చరమగీతం పాడేందుకు 2024లో ఎంతో మంది ఎన్నో నోములు, పాదయాత్రలు, మొక్కులు మొక్కు కున్నారన్నారు. అంటే గత ప్రభుత్వం ఏవిధంగా ప్రజలను అణచివేసిందో అర్థమవుతుందన్నారు. ఈ సందర్భంగా సాంబయ్యకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## వీనుల విందుగా శశాంక్ వేణుగాన కచేరి

**గుంటూరు కల్చరల్,జనవరి 17,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురం శ్రీత్యాగరాజ మందిరం కళావేదికగా గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీత్యాగ బ్రహ్మ ఆరాధనోత్సవాల్లో శనివారం సాయంత్రం కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ శశాంక్,చెన్నై వేణుగాన కచేరి సంగీతాభిమానులను అలరించింది.వీరికి వయోలిన్‌పై శృతి సారధి,చెన్నై,మృదంగంపై సుబ్బరాయ ఫల్గుణ,విజయవాడ,బుర్ర శ్రీరామ్,చెన్నై చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాలను అతిధులు చార్టర్డ్ అకౌంటెంట్ వడ్లమాని రవి,ప్రెసిడెంట్ త్యాగరాజ సాంస్కృతిక సంఘం డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, వింజమూరి రంగసాయి,సంస్థ ప్రధాన కార్యదర్శి, ఎం.వై.శేషరాణి,కార్యవర్గ సభ్యులు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు.ఉదయం కార్యక్రమాల్లో 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు లఘుగాత్ర,వీణ వయోలిన్ కచేరీలు జరిగాయి.ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.రాజేశ్వరీ,మాధవపెద్ది మీనాక్షి,పాటిబండ లలితాదేవి,కార్యదర్శి ఎ.వి.మంగాదేవి,విజయలక్ష్మీ పాల్గొని కళాకారులను సత్కరించారు.



# పాదచారులకు ఇబ్బందులు కలిగించ వద్దు

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, జనవరి 17, ప్రభాతవార్త:** పురపాలక సంఘంలోని పలు వార్డుల్లో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు శనివారం పర్యటించారు. పలు వార్డుల్లో, ప్రాంతాల్లో నూతనంగా ఇంటి నిర్మాణాలు చేపట్టేవారు రోడ్డుపైనే కంకర, ఇసుక, తదితర సామాగ్రిని వేసి ఉండడాన్ని గుర్తించారు. ఈ విధంగా రోడ్డుపై పడవేయడం వల్ల పాదచారులకు, వాహన చోదకులకు ఇబ్బంది కరంగా ఉంటుందని చెప్పారు. ఇంటి నిర్మాణ సామాగ్రిని రోడ్డు మీద కాకుండా మీ సొంత ఆవరణలోనే ఉంచుకోవాలన్నారు. ఒక వేళ స్థలం లేని పక్షంలో సామాగ్రిని దించిన 24గంటల్లోపు



వాటిని పక్కకు తొలగించాలన్నారు. నిబంధనలు అతిక్రమించి, రోడ్లపై సామాగ్రి వేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే, సదరు యజమానులపై మునిసిపల్ చట్టాల ప్రకారం భారీ జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతే కాకుండా సామాగ్రిని కూడా జప్తు చేస్తామన్నారు. కొంతమంది పుట్‌పాత్‌లపై కూడా ఇసుక, ఇటుక, కంకర తదిరాలను పోసి నడవడానికి ఇబ్బందికరంగా పుట్‌పాత్‌లను తాయు చేస్తున్నారన్నారు. పట్టణ పౌరులకు ఇబ్బందులు కలిగించ కుండా ఉండే విధంగా మునిసిపల్ అధికారులకు సహకరించాలని కమిషనర్ కోరారు. పట్టణాన్ని స్వచ్ఛ స్వర్ణపురిగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఆలోచన చేయాలి

## -వ్యవసాయ సహాయ సంచాలకురాలు రామకోటేశ్వరి

**మాచవరం(పొన్నూరు), జనవరి 17, ప్రభాతవార్త:** రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ



సహాయ సంచాలకురాలు (ఏడిఎ)వి.రామకోటేశ్వరి సూచించారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో నువ్వు పంటలో సమగ్ర యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరి మాట్లాడుతూ రైతులు నూనె గింజల సాగుపై మక్కువ చూపాలన్నారు. ఈ సాగు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. రైతులు విచక్షణా రహితంగా పురుగుమందులు పిచికారి చేయడం వల్ల పురుగులు వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకునే రైతుల కు సాగు ఖర్చులు పెరుగుతున్నాయన్నారు. కనుక తగిన మోతాదులో మాత్రమే మందులు పిచికారి చేయాలని కోరారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ.మనోజ్ మాట్లాడుతూ రైతులందరూ ఒకే పంట పండించడం వల్ల సరైన గిట్టుబాటు ధర పొందలేకపోతున్నా రన్నారు. అంతేకాకుండా సాగులో కూడా ఖర్చు పెగుతున్నందున ప్రత్యామ్నాయ పంటలపై ఆలోచన చేయాల్సి ఉందన్నారు. నువ్వులో కొత్త రకాలు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటిలో ముఖ్యంగా వైఎల్‌యం-66, వైఎల్ఎం-146 రకాలు ఎకరానికి 5నుంచి 6క్వింటాళ్ళ వరకు దిగుబడిని అందించగలవని తెలిపారు. మిగతా పంటలు మాదిరి కాకుండా తేలికపాటి ఒకటి రెండు తడులతో మేలైన దిగుబడులు పొందవచ్చున్నారు. అంతేకాకుండా రైతులకు జీవన ఎరువులు వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి సునీత, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, విఏఏ ప్రవళిక, దుర్గమ్మ, ఎంపీఈవో సింహాద్రి సురేష్‌బాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో ఘనంగా ప్రారంభమైన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**తాడేపల్లి,జనవరి 17,ప్రభాతవార్త :** స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో శనివారం అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైనట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ జి.పార్ధసారధి వర్మ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ ఎస్.సంతోష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి,అలాగే జాతీయ స్థాయి ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించడానికి ఈ టోర్నమెంట్ ఒక గొప్ప వేదికగా నిలవనుందన్నారు.ప్రతిభావంతులైన బ్యాడ్మింటన్ క్రీడాకారులు తమ విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహిస్తూ పోటీల్లో పాల్గొనడం విశేషమన్నారు.ఈ కూటమి ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్న శాప్ ఛైర్మన్,దేశంలోనే తొలిసారిగా రాత పరీక్ష లేకుండా,హారిజంటల్ రిజర్వేషన్ విధానం ద్వారా నిర్వహించిన మెగా స్పోర్ట్స్ డిఎస్సీ ద్వారా 421మంది అర్హత కలిగిన క్రీడాకారులకు ఉద్యోగాలు కల్పించామన్నారు.అమరావతిలో అన్ని క్రీడలను ఒకేచోట నిర్వహించేందుకు ప్రపంచస్థాయి స్పోర్ట్స్ సిటిని ఏర్పాటు చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న నాలుగుజోన్లలో విజేతలైన జట్లు ఒక్కో జోన్‌కు నాలుగు జట్లులు చొప్పున మొత్తం 16జట్లు 16విశ్వవిద్యాలయాల నుండి బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.కెఎల్ విశ్వవిద్యాలయానికి చెందిన అంతర్జాతీయ స్థాయి ఇండోర్ స్టేడియంలో ఈ మ్యాచ్‌లు శనివారం నుండి మూడు రోజుల పాటు జరుగుతున్నాయి.అన్ని సౌకరానయలు కల్పించినట్లు కెఎల్ క్రీడల డైరెక్టర్,సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు.అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ జనవరి 17,18,19తేదీల్లో కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్సిటీ




ప్రాంగణంలో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జి.పార్ధసారధి వర్మ,క్రీడల డైరెక్టర్ కె.హరికిషోర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.దేశ వ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు ప్రోత్సాహన్ని అందించడం ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

తొలిరోజు 16జట్లు ఆడిన తర్వాత కెఐఐటి యూనివర్సిటీ ఒడిశా పైన బెంగళూరుకు చెందిన జైన్ యూనివర్సిటీ విజయం సాధించగా,దీన్ దయాళ్ ఉపాధ్యాయ యూనివర్సిటీ పైన యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ విజయం సాధించింది.వీటితో పాటు మరో 6జట్లు విజేతలుగా నిలిచాయి.ఆదివారం 8జట్లు తలపడనున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలిండియా యూనివర్సిటీల పరిశీలకులు డాక్టర్ కిరణ్,వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసార ధివర్మ,ప్రొ విసీలు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్ధి సంక్షేమ విభాగం ఇన్‌చార్జ్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్‌ప్రసాద్,క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్,వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి సంగం కట్టుబడి ఉంది

## -సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు

**పొన్నూరు, జనవరి 17, ప్రభాతవార్త:** పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి సంగం డెయిరీ కట్టుబడి పనిచేస్తోందని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుడు, సొసైటీ సభ్యుడు లుక్కా అంకమ్మరావు ఇటీవల మృతి చెందారు. సంగం డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ఉత్పత్తిదారుడు మృతి చెందితే, మృతి చెందిన వారి అంత్యక్రియకులు సంగం డెయిరీ రూ.10వేలు మృతుడి నామినీకి



అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా అంకమ్మరావు నామినికి సంబందిత అంత్యక్రియల నగదును అందజేశారు. సంగం డెయిరీ పాల ఉత్పత్తికి సంబంధించి అనేక నిర్ణయాలు తీసుకొంటూ ముందుకు సాగుతుందన్నారు. సంగం డెయిరీకి పాలు పోసేవారికి రాయితీపై దాణా అందజేయడంతోపాటు పాల ఉత్పత్తిదారుల కుటుంబాలకు అనేక సంక్షేమ, భీమా పథకాలను కూడా అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సంగం డెయిరీకి పాలు పోసి ఆర్థికంగా బలపడాలని బొర్రు రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# పునీత ఆంతోని దేవాలయంలో మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

**చేబ్రోలు(పొన్నూరు), జనవరి17, ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని చీలిపాలెం ప్రాంతంలో నూతనీకరించిన పునీత ఆంతోని దేవాలయంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రజలంతా



సుఖశాంతులతో, భోగభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని పునీత ఆంతోని దేవాలయంలో వేడుకున్నారు. దేవాలయం కమిటి సభ్యులు ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు తదితరులున్నారు.

# వైకాపా సంస్థాగతం నిర్మాణంపై ప్రతి కార్యకర్త పనిచేయాలి

**మంగళగిరి, జనవరి 17, ప్రభాతవార్త:** పార్టీ సంస్థాగతం నిర్మాణంపై పార్టీ అధిష్టానం నిర్ణయంపై ప్రతి కార్యకర్త పార్టీకి పనిచేయాలని గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త దొంతిరెడ్డి నిర్మాణం పై ఈ సమావేశం ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయి నుండి మండల, గ్రామ ,వార్డులు వరకు పార్టీని బలోపితం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలకు కార్యకర్తలందరూ సిద్ధం కావాలని అన్నారు. గుంటూరు జిల్లాలో నెంబర్ వన్ గా వేమారెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గంలో వైయస్సార్




వేమారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి ఆత్మకూరు బైపాస్ రోడ్డు నందు గల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "పార్టీ సంస్థాగతం కమిటీ నిర్మాణంపై" నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్, అసెంబ్లీ పరిశీలకులు యార్లగడ్డ మదన్మోహన్ గౌడ్ , అసెంబ్లీ పరిశీలకులు ఈమని రాఘవ రెడ్డి, మాజీ ఆప్కో ఛైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు పాల్గొని ప్రసంగించారు.మంగళగిరి నియోజకవర్గంలో సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పార్టీని బలోపితం చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పండగ చేసుకుంటున్న వారు పెట్టుబడిదారులు, ముఖ్యమంత్రి చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ మాత్రమే పండగ చేసుకుంటున్నారు. పార్టీ పదవులను డిజిటలైజేషన్ చేయడానికి పార్టీ అధిష్టానం నిర్ణయంపై పార్టీ సంస్థాగతం కాంగ్రెస్ పార్టీ నడుస్తుందన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం కార్యకర్తల ,నాయకుల పేర్లను డిజిటలైజేషన్ చేస్తున్నాం అధిష్టానం నిర్ణయంతో ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉండేటట్టుగా ఐడెంటిటీ కార్డు క్రియేట్ చేస్తున్నా మన్నారు.ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర కేంద్ర కార్యాలయానికి అనుసంధానం చేసే విధంగా ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. అందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమం పార్టీని సంస్థాగతంగా బలోపితం చేసే విధంగా చేయాలని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల్ స్వామి రెడ్డి, తాడేపల్లి మండలం అధ్యక్షులు అమర నాగయ్య, దుగ్గిరాల మండలం అధ్యక్షులు తాడి బోయిన శివగోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# దీవెనలు భగవంతుని ఆశీస్సులతో సమానం

## - సీనియర్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి

**గుంటూరు వెస్ట్, జనవరి 17,ప్రభాతవార్త:** సంక్రాంతి అనగానే ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాలలో ఉంటున్న పిల్లలు,బంధుగణం ఇళ్లకు వచ్చి వేడుకల్లో పాల్గొంటూ ఉండడం సహజం.. అయితే అనూహ్యంగా సాక్షాత్తు తమకు ఆపరేషన్ చేసిన డాక్టర్ సంక్రాంతిని మీతో జరుపు కుంటానంటూ వస్తే... ఇక వారి మోముల్లో వెలిగే ఆనందాలకు హద్దు ఉండదు కదా. సరిగ్గా ఇలాగే జరిగింది సీనియర్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి విషయంలో. ఈ సంక్రాంతిని వినూత్నంగా జరుపుకోవాలని భావించి రెండు దశాబ్దాల క్రితం తన చేత మోకీలు మార్పిడి ఆపరేషన్లు చేయించు కున్న పేషంట్ల జాబితాను చేతబట్టి వాళ్ల ఇళ్లకు వెళ్లారు. గుంటూరు, ఫిరంగిపురం తదితర ప్రాంతాల లో ఉంటున్న పేషంట్లను పరామర్శించారు. స్వీట్ ప్యాకెట్లు, పండ్లు, చెరకు గడలను అందించి, శాలువాలతో





సత్కరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సాక్షాత్తు తమకు ఆపరేషన్ చేసి.. పూర్వపు నడకను ఇచ్చిన డాక్టరే పండుగ పూట తమ ఇంటికి రావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.ఇందులో భాగంగానే 20 ఏళ్ల క్రితం (2006) తాను చేసిన తొలి మోకీలు మార్పిడి ఆపరేషన్ చేసిన బాలమ్మ (92) ఇంటికి( కృష్ణ నగర్) వెళ్లారు. ఇప్పటికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కగా నడవడం,తన పనులు తాను చేసుకోవడం చూసి ఆశ్చర్య పోవడం ఆమెను చూడటానికి వెళ్లిన వారి వంతు అయింది. తిరిగి వచ్చే సమయంలో మొదటి అంతస్తు నుంచి మెట్లు దిగి కారు వరకు వచ్చి సాగనంపడం డాక్టర్ నరేంద్ర రెడ్డిని సంభ్రమాశ్చర్యాలు లో ముంచేత్తింది. గుంటూరు, ఫిరంగిపురం తదితర ప్రాంతాలలో నివాసం ఉంటూ తన వద్ద మోకీలు మార్పిడి ఆపరేషన్లు చేయించుకున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో 15,20 ఏళ్ల క్రితం తాను మోకీలు మార్పిడి ఆపరేషన్లు చేసిన వారిని సంక్రాంతి పండుగ దినాల్లో పరామర్శించాలని అనిపించిందని అన్నారు. తాను వెళ్ళినప్పుడు వారి కళ్ళల్లో కనిపించిన ఆనందం, కృతజ్ఞత ఎప్పటికీ మర్చిపోలేని తెలిపారు. బొట్లు పెట్టి హారతులు ఇవ్వడం, స్వయంగా స్వీట్లు తినిపించడం, సత్కరించడం చూస్తే నిజంగా ఒక వైద్యనికి ఇంతకన్నా కావాల్సిందే ఏముంది అనిపిస్తుందని అన్నారు. వారి దీవెనలు భగవంతుని ఆశీస్సులతో సమానమని డాక్టర్ నరేంద్ర రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# రేపు వైకాపా సంస్థాగత నిర్మాణ కార్యక్రమం

**పొన్నూరు, జనవరి 17, ప్రభాతవార్త:** స్థానిక ఇటికంపాడు రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 19వ తేదీ సాయంత్రం 4గంటలకు నియోజకవర్గస్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ (టాస్క్‌ఫోర్స్ ) కార్యక్రమం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి



మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని విభాగాల ప్రతినిధులు, జడ్పిటీసీలు, ఎంపీపిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీసీటీలు, మాజీ సర్పంచులు , బూత్ కమిటి అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు, జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, విజయవాడ, గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, పోతిన మహేష్, సమన్వయకర్తలు దొంతిరెడ్డి వేమారెడ్డి, షేక్ నూరిఫాతిమా, అన్నాబత్తుని శివకుమార్, డైమండ్‌బాబు, బలసాని కిరణ్‌కుమార్ పాల్గొంటారన్నారు.

# సోమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మాస శివరాత్రి వేడుకలు

**పెదనందిపాడు జనవరి 17 (ప్రభాతవార్త)** పెదనందిపాడు లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా శనివారం భక్త సమాజం ఆధ్వర్యంలో స్వామివారికి మహన్యాస పూర్వక. ఏకాదశ



రుద్రాభిషేకం. లలితా సహస్ర నామ పారాయణం. సహస్ర కుంకుమార్చన .పరివార దేవతార్చన. ఇత్యాది కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వడ్లమూడి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో చీమకుర్తి వెంకటరావు దుర్గాదేవి. కొల్లా వీరయ్య చౌదరి రచన. దంపతులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం దాత కూని శెట్టి శ్రీలక్ష్మి. కొమ్మినేని వెంకటేశ్వరరావు.తదితరుల సహాకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనిశెట్టి శ్రీనివాసరావు లక్ష్మీ పద్మజ దంపతులు. వసంతరావు. నాగేశ్వర స్వామి. ధనలక్ష్మి. రమాదేవి. కళావతి. నాగమణి. వి రాజేష్. కొండపాటూరు నాగేశ్వరరావు. ఆర్ అర్జున్ రావు తదితరులు పాల్గొని సేవలందించారు

# దివంగత ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలను విజయవంతం చేయండి

**వట్టిచెరుకూరు, జనవరి 17, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మరియు విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విజయవంతంగా జరపాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సాంబ శివరావు మాట్లాడుతూ.. ఆదివారం సాయంత్రం గం.4లకు మండల కేంద్రంలో ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు



ఘనంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ప్రత్తిపాడు శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు హాజరు కానున్నట్లు తెలిపారు. కావున మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బజాజ్ చేతక్ సీ25 ఆవిష్కరణ

**విజయవాడ / అమరావతి, జనవరి 17, ప్రభాతవార్త :** తమ నూతన చేతక్ సీ 25 ను విడుదల చేస్తున్నట్లు బజాజ్ ఆటో లిమిటెడ్ అర్బనైట్ బిజినెస్ విభాగ అధ్యక్షులు ఎరిక్ వాస్ ప్రకటించారు. నగర వీధుల్లో ఎంతో స్టైలిష్‌గా, స్లీక్ డిజైన్‌తో వీధి కళాకృతుల నుండి ప్రేరణ పొందిన గ్రాఫిక్స్‌తో, 6 ఆకర్షణీయమైన రంగులలో నియో క్లాసిక్ డిజైన్, ప్రీమియం మెటల్ బాడీ, అత్యుత్తమ పెయింట్ ఫినిషింగ్, సిగ్నేచర్ డి.ఆర్.ఎల్ హెడ్‌ల్యాంప్ మరియు జాయింట్లు లేని మోనో బాడీ నిర్మాణం లభిస్తుందని అన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్ష తప్పదు

**గుంటూరు క్రైమ్, జనవరి17,ప్రభాతవార్త:** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా పట్టుబడిన 11 మందికి శనివారం న్యాయస్థానం శిక్షలు విధించింది.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ



బెల్లం శ్రీనివాస్ సూచనల ప్రకారం ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. అశోక్ కుమార్ నేతృత్వంలో గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడ్డాయి.ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 11 మంది వాహనదారులను పోలీసులు గుర్తించి, వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి తగిన శిక్షలు, జరిమానాలు విధించింది. శిక్షల వివరాలు: జైలు శిక్షలు: మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు ఆటో డ్రైవర్లకు న్యాయస్థానం 7 రోజుల చొప్పున జైలు శిక్ష విధించింది.జరిమానాలు:1 వాహనదారుడికి రూ. 10,000/ జరిమానా4 మందికి ఒక్కొక్కరికి రూ. 7,000/ జరిమానా4 మందికి ఒక్కొక్కరికి రూ. 5,000/ జరిమానా మొత్తం విధించిన జరిమానా మొత్తం : రూ. 58,000/ గుంటూరు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తూ ప్రజల భద్రత దృష్ట్యా మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరం. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత కఠినంగా కొన సాగుతాయి," అని హెచ్చరించారు.

# ఎస్పీను మర్యాద పూర్వకంగా కలిసిన కమిషనర్

**గుంటూరుక్రైమ్,జనవరి17,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ని గుంటూరు నగర నూతన మున్సిపల్ కమిషనర్ కే. మయూర్ అశోక్, ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. అనంతరం స్నేహపూర్వక చర్చలు జరిపారు.గుంటూరు నగర నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్పీ. మయూర్ అశోక్



ను ఆత్మీయంగా ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు ఉత్తమమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ,మున్సిపల్ పరిపాలన పరస్పర సమన్వయంతో పనిచేయడం ద్వారా గుంటూరు నగర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లా పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కే. మయూర్ అశోక్ ఐఏఎస్ 2018 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో విజయనగరం,విశాఖపట్నం జిల్లాల్లో జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించి, అనంతరం గుంటూరు నగర మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై నియమితులయ్యారు.

# నూతన కమిషనరును అభినందించిన కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు

**గుంటూరు కార్పొరేషన్, జనవరి17, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా శనివారం బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి కె మయూర్ అశోకును కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధిపతులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు కలిసి ప్రత్యేకంగా అభినందించారు. అదనపు కమిషనర్ చల్లా



ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, సిహెచ్ శ్రీనివాస్, వెంకట కృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, మేనేజర్ బాలాజీ భాష, సీఎం ఓహెచ్ శాంతి కళ, అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, కార్పొరేషన్ ఉద్యోగ సంఘాల యూనియన్ నాయకులు, కార్పొరేటర్లు ప్రత్యేకంగా కలిసి అభినందించారు.



# ప్రమాదాల నివారణే లక్ష్యం : సిఐ నాయబ్ రసూల్

**తెనాలి టౌన్,జనవరి17,(ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తెనాలి మండల పరిధిలో పోలీసులు ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో రూరల్ గ్రామాల్లో నిర్వహించిన ఈ తనిఖీలు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు,తెనాలి డీఎస్పీ జనార్ధన్ రావు పర్యవేక్షణలో జరిగాయని,రోడ్డు భద్రతా ప్రమాణాల అమలులో భాగంగా ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించినట్లు సిఐ నాయబ్ రసూల్ తెలిపారు.ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు సహా అన్ని రకాల వాహనాలను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన సుమారు 12 వాహనాలకు 12720/ రూపాయల చలానా లు వ్రాయడమైనది . ముఖ్యంగా హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారా అనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ బుక్, ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికెట్ వంటి పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అధిక వేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు హెల్మెట్ ధరించని వారి చేత హెల్మెట్ ప్రమాణం చేయించారు. అనంతరం సీఐ నాయబ్ రసూల్,మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలంటే వాహనదారుల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకునే బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, చెల్లుబాటు అయ్యే పత్రాలు కలిగి ఉండడం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, మైనర్ బాలురు, బాలికలకు వాహనాలు అప్పగించరాదని సిఐ స్పష్టం చేశారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీలలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

